కొమురం భీమ్
Komurambheem Telugu Daily




# తెలంగాణలో భూముల విలువల్లో సవరణ

(మొదటి పేజీ తరువాత)

భూముల మార్కెట్ విలువలు జూన్ 5 నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూముల విలువల సవరణ శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ పరిస్థితుల మేరకు కొత్త విలువలు ఉన్నాయన్నారు. నిపుణుల సూచనలు, అధికారుల సలహాలతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రాంతాలవారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు పరిశీలించామన్నారు. భూలావాదేవీల్లో సమస్య పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా పునఃపరిశీలన చేశాం. 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువలపై సమీక్ష జరిపాం. గ్రామీణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు అధ్యయనం చేశాయి. అభివృద్ధి, భూముల డిమాండ్, మార్కెట్ పరిస్థితులు, ఓఆర్‌ఆర్, ఆర్‌ఆర్‌ఆర్, కొత్త రోడ్లు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణను ప్రమాణాలుగా తీసుకున్నాం. ఎ÷-లాట్ల విషయంలో అసమానతలు తొలగిస్తూ కొన్ని చోట్ల అన్ని అంతస్తులకు ఒకే ధర ఉంటుంది. ఇప్పటికే అధిక ధర ఉన్నచోట పెంపు ప్రతిపాదనలు లేవు. హెచ్ఎండీఏ, క్యూర్, ఇతర ప్రాంతాలకు ప్రాథమిక మార్కెట్ రేట్లు నిర్ణయించాం. 2021 తర్వాత నిర్మాణ వ్యయాలు సవరించడంతో కొత్త ధరల అవసరం ఏర్పడింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకతతో సవరణలు చేపట్టాంఅని మంత్రి తెలిపారు.



## ఇంటిపై చెట్టు పడి నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి

- **సర్పంచ్ ఇర్పా స్రవంతి, ఉపసర్పంచ్ గాలిపద్మ**

**చంద్రుగొండ, జూన్ 3 (కొమురం భీమ్ న్యూస్) :** గాలి వాన దుమరానికి రేకుల ఇంటిపై భారీ వృక్షం పడి ఇల్లు కూలిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధలా ఆదుకోవాలని రేపల్లెవాడ పంచాయతీ సర్పంచ్ ఇర్పా స్రవంతి, ఉపసర్పంచ్ గాలి పద్మలు డిమాండ్ చేశారు. బుధవారం రేపల్లెవాడ పంచాయతీ, సత్యన్నారాయణపురం గ్రామంలో గాలివాన దుమరానికి బచ్చల రామరావుకు చెందిన రేకుల ఇంటిపై భారీ వృక్షం పడిన ప్రదేశాన్ని సర్పంచ్, ఉపసర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీపరంగా అన్ని విధలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. గాలి వానతో ఇంటితో పాటు, ఇంట్లో సామాన్లు కోల్పోయిన బాధిత కుటుంబానికి ఇంటిని మంజూరు చేయాలన్నారు. వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు మార్తి సత్యనారాయణ, నడిపి క్రిష్ణయ్య, గ్రామస్తులు సీతరాములు, గోపాలరావు, రుషీశ్వరరావు, తదితరులు ఉన్నారు.



## దిశ దశ కర్మలకు నూనె బియ్యం పంపిణీ చేసిన ఎఎస్‌స్పీ మండల కమిటీ

**గుండాల, జున్ 3 (కొమురం భీమ్ న్యూస్)** గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో ముత్తాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కల్తీ రాధా, కల్తీ లక్ష్మణ్ దంపతులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ ముత్తాపురం గ్రామంలో చింత రామయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణంతో మరణించిన కుటుంబానికి దశ దిశ కర్మలకు అరకింట బియ్యం, ఒక నూనె డబ్బా, పంపిణీ చేసి వారి కుటుంబానికి ప్రాగడ సానుభూతి తెలియజేసి భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనేం రమణబాబు పూనేం వసంత్ ఈసం చలపతి జబ్బ సుదర్శన్ గొగ్గెల సుధాకర్ మోకాళ్ళ కృష్ణ గోగ్గేలా శేఖర్ జోగా రాంబాబు చింత నరసయ్య సనప విష్ణు చింత శ్రీను చింత రాజాబాబు సనప నరసయ్య గోగ్గేలా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5వ తేదీన చలో హైదరాబాద్

- **తెలంగాణ విద్యా పరిరక్షణకమిటీ పిలుపు**

**గుండాల, జూన్ 3 (కొమురం భీమ్ న్యూస్) :** గుండాల మండల కేంద్రంలో విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం జరిగిన సమావేశమునకు పర్శికరవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు పూ నెం, మంగయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్య పటిష్టత, విస్తరణకై పోరాడుదాం. విద్య ప్రైవేటీ కరణను, కార్పొరేటీ కరణను ప్రతిఘటిద్దాం, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలకు వ్యతిరేకంగా, విద్య వ్యాపార వస్తువుగా మార్చే ప్రయత్నాలను అడ్డుకోవడానికి, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చేయడానికి మనమంతా ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. ప్రభుత్వ విద్య పటిష్టను కాపాడ టం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడం, కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం నిధులు విద్యకు కేటాయించాలి. జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి.



ప్రస్తుమున్న ప్రాంతాలలోనే రెసిడెన్షియల్ స్కూళ్లను కొనసాగిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల స్థాపనను ఆపివేయాలి. వేలాది స్కూళ్లను నిర్లక్ష్యం చేసి మూసి వేయడానికి దారితీసే తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థాపనను మానుకోవాలి. అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ పద్ధతిలో కేంద్రీయ పాఠశాల స్థాయికి అభివృద్ధి చేయాలి. విద్య ప్రైవేటీ కరణను కార్పొరేటీ కరణ విధానాలను తిప్పి కొట్టడం కోసం జూన్ 5న తేదీన హైదరాబాదులో సుందరయ్య పార్క్ నుండి ఇందిరపార్క్ వరకు నిర్వహించే ర్యాలీబిధర్నాకు మండలం నుండి భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఊకె శ్రవణ్, అరెం రామారావు, కల్తీ సుదర్శన్, తడివి శెట్టి నాగరాజు, గడ్డం లాలయ్య, కల్తి ప్రభాకర్, కుంజ నరేష్, కోరెం నరేందర్, ఎస్. కె వసీం, ఈసం శంకరన్న, తెల్లం రాజు, వై వెంకన్న, కోదూ రి జగన్, మానాల ఉపేందర్, సనప కిషెంధర్ రావు, కుంజ బుచ్చయ్య, మోకాల పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, పింఛన్‌దారులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది

- **బిఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు**



**చర్ల, జూన్ 3 (కొమురం భీమ్ న్యూస్) :** ఉద్యోగులు, పింఛన్‌దారుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మోసపూరితంగా ఉన్నాయని బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా విమర్శించారు. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారంలోకి తీసుకొచ్చిన ఉద్యోగ వర్గాన్నే ఇప్పుడు ప్రభుత్వం మోసం చేస్తోందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో వేతన సవరణ, కరవు భత్యాల బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడో సంవత్సరంలోకి అడుగుపెడుతున్నప్పటికీ వాటి అమలుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఆరోగ్య భద్రత పథకం పేరుతో ఉద్యోగుల వేతనాల నుంచి ఒకటిన్నర శాతం కోత విధించిందని ఆరోపించారు. ఈ కోతల ద్వారా ప్రతి ఏడాది సుమారు రూ.520 కోట్లు ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల నుంచి ప్రభుత్వ ఖజానాకు చేరుతున్నాయని పేర్కొన్నారు. పథకం విధివిధానాలను పూర్తిగా తెలియజేయకుండానే జీతాల నుంచి కోతలు విధించడం అన్యాయమన్నారు. జూన్ నెల నుంచి కోతలు అమలు చేస్తామని చెప్పి మే నెల వేతనాల నుంచే రూ.500 నుంచి రూ.2 వేల వరకు కోత విధించారని ఆరోపించారు. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే ఇద్దరి వేతనాల నుంచీ కోత విధించడం సరైన విధానం కాదన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు వంద రోజుల్లో అన్ని పింఛన్ ప్రయోజనాలు అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పటివరకు పది శాతం మందికి కూడా పూర్తి ప్రయోజనాలు అందించలేదని విమర్శించారు. ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోగ్య పథకం మాయలో పడి వేతన సవరణ, కరవు భత్యాల వంటి ప్రధాన అంశాలను మరచిపోయారని తాతారావు అన్నారు. ఈ పథకం వల్ల భవిష్యత్తులో ఉద్యోగులకు లాభమా, నష్టమా అనే విషయాన్ని ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు లోతుగా ఆలోచించాలని సూచించారు. ఉద్యోగుల నుంచి వసూలు చేస్తున్న నిధులకు సమానంగా ప్రభుత్వం తన వాటాను జమ చేస్తుందా లేదా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఉద్యోగులు, పింఛన్‌దారులు గుర్తించి ప్రశ్నించాలని దొడ్డి తాతారావు పిలుపునిచ్చారు.

## సీజనల్ వ్యాధులపై ఆరోగ్య క్యాంపులు నిర్వహించాలి

- **మండల అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ**

**ఏన్కూరు, జూన్ 3 (కొమురం భీమ్ న్యూస్) :** సీజన్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉంది గ్రామాలలో క్యాంపులు నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ కోరారు.వర్షాకాలంలో ముందస్తు చర్యలపై బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్లపై మరుగు నీరు చేరకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులు కోరారు. ఇంకుడు గుంతల నీరు రోడ్లపై రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ముంపు ప్రమాదాల నివారణకు ముందస్తుగా



ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గాలి దుమారాలకు ఇది అధికారులు అప్రమత్తంగా ఉండి వెంటనే చర్యలు చేపట్టే విధంగా చూడాలని కోరారు.వర్షాకాలంలో విరివిగా మొక్కలు నాటాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ జివిఎస్ నారాయణ, ప్రభుత్వ వైద్యాధికారి నాగమణి, పంచాయతీరాజ్ ఏఈ సూర్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు రూ.20వేల మోటర్ వితరణ

**ఏన్కూరు, జూన్ 3 (కొమురం భీమ్ న్యూస్) :** ఏన్కూరులో హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనుల్లో భాగంగా శెట్టిపల్లి నారాయణ, బసవమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం రూ.20వేల మోటర్, సామాగ్రి అందజేశారు. హిందూ శ్మశానవాటిక దశల వారీగా అభివృద్ధి చేస్తున్న డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు అక్కడ బోరులో మోటర్, విద్యుత్ సామాగ్రి పనిచేయడం లేదని గ్రామస్థుల ద్వారా తెలుసుకున్నారు. మార్కెట్‌యార్డు సమీపం నుంచి విద్యుత్ సదుపాయం కల్పించి మోటర్ బిగించే ఏర్పాటు చేశారు. ఏళ్లుగా శ్మశానవాటికలో ఉన్న సమస్యను పరిష్కరించిన వైద్యులు నాగేశ్వరరావుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. స్వయంగా ఆయనే వచ్చి మోటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కొండపల్లి నాగేశ్వరరావు, కడియాల



కోటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ గుగులోతు లచ్చిరాంనాయక్, గ్రామస్థులు మేడ ధర్మారావు,ముదిగొండ పుల్లయ్య, కూరాకుల కోటేశ్వరరావు, అత్తులూరి కోటాచారి, నిమ్మల నాగేశ్వరరావు, దళపతి భువనేశ్వర్ రాజు, మొగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- **ఖమ్మం గ్యాస్ట్రో డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు**

**ఏన్కూరు, జూన్ 3 (కొమురం భీమ్ న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఖమ్మం డాక్టర్ జీవనకోశ




వ్యాధి ప్రముఖ వైద్యులు డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరావు అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన తరుణ్ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడా పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు. వైరా ఎమ్మెల్యే తనయుడు విగ్నేష్ నాయక్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యాలాలు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, నాయకులు దళపతి భువనేశ్వర్ రాజు, ఒక్కంతుల సాగర్, మొగిలి నాగరాజు, నన్నే ఖాన్, తంబళ్ల రవి, చిన్న స్వామి,సామేలు, పంతగాని నరేష్, టోర్నమెంట్ సభ్యులు నారాయణ దాసు నరసింహారావు, కూరాకుల రమేష్, రత్నాకరం వంశీ, వారణాసి పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభకు పురస్కారం

- **గురుదేవ్ విద్యాలయ విద్యార్థిని మాధురికి రూ.10 వేల నగదు బహుమతి**

**చర్ల, జూన్ 3 (కొమురం భీమ్ న్యూస్) :** ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో విజయవాడకు చెందిన "ప్రకృతి వాకర్స్ టీమ్" గురుదేవ్ విద్యాలయానికి చెందిన విద్యార్థిని బి. మాధురిని రూ.10,000 నగదు పురస్కారంతో సత్కరించింది. 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 562 మార్కులు సాధించడంతో పాటు టీజీ ఆర్జేసీ సెట్‌లో రాష్ట్ర స్థాయిలో 18వ ర్యాంకు సాధించిన మాధురి ప్రతిభను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. బుధవారం గురుదేవ్ విద్యాలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థిని కుటుంబ సభ్యుల సమక్షంలో మాధురిని ఘనంగా అభినందించి నగదు బహుమతిని అందించారు. జన్మభూమిపై మమకారంతో పేద విద్యార్థులకు అండగా నిలవాలనే సదుద్దేశంతో శ్రీ పరుచూరి మనోహర్ ప్రసాద్, వారి సతీమణి శ్రీమతి పరుచూరి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఈ సహాయం అందించబడింది. ప్రకృతి వాకర్స్ టీమ్ వ్యవస్థాపకురాలు ప్రకృతి రవి తనుజ స్ఫూర్తితో ఏర్పడిన ఈ సేవా సంస్థ సభ్యులు ప్రతి నెలా తలా రూ.100 చొప్పున పొదుపు చేసి, ఆ మొత్తాన్ని పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం వినియోగిస్తున్నారు. ఈ ఏడాది గురుదేవ్ విద్యాలయ విద్యార్థిని మాధురి ప్రతిభను గుర్తించి ఆమెకు నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి మాట్లాడుతూ, విద్యార్థినికి ఈ ప్రోత్సాహక బహుమతి అందించేందుకు కృషి చేసిన సామాజిక కార్యకర్త వేములపల్లి ప్రవీణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకటరమణ, సామాజిక సేవా కార్యకర్త వి. ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు గిరి, అకడమిక్ కో-ఆర్డినేటర్లు ఎం.వి. సుబ్రహ్మణ్యం, జి. శ్రీనివాస్ పాల్గొని మాధురి, పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన పద్మశాలి సంఘం కీలక నేతలు

- **ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మండల అధ్యక్షులు విజయ్ నాయుడు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక**
- **టౌన్ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలు**

**చర్ల, జూన్ 3** చర్ల పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ ఊతమిచ్చే పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు, ముఖ్యంగా పద్మశాలి సంఘానికి చెందిన ప్రభావవంతమైన నేతలు చింత నాగేంద్ర బాబు (నాగబాబు ), ఇరసవడ్ల రాము, చిప్ప మూర్తి, అలవాల మురళి, మరియు సిపిఎం పార్టీ సభ్యులు బండారి నరసింహారావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మండల అధ్యక్షులు విజయ్ నాయుడు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చింత నాగేంద్ర బాబు (నాగబాబు ) మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ విధానాలు, రాష్ట్రంలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై చేరుతున్నట్లు తెలిపారు. పద్మశాలి సంఘంలో బలమైన నాయకత్వం కలిగిన నేతలు కాంగ్రెస్‌లో చేరడంతో చర్ల టౌన్‌లో పార్టీకి మరింత బలం చేకూరిందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఇటీవల వరుస చేరికలతో కాంగ్రెస్ పార్టీ గ్రామాలు, పట్టణాల్లో తన ప్రభావాన్ని విస్తరించుకుంటోందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డి సి సి ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి, మండల అధ్యక్షులు విజయ్ నాయుడు, సీనియర్ నాయకులు లంక రాజు, తాండవ రాయుడు, ముమ్మానేని అరవింద్, నాని బాబు, బ్రహ్మానంద రెడ్డి, మరియు కార్యకర్తలు పాల్గొని కొత్తగా చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

